# మిసెస్ అండర్‌స్టాండింగ్



బాపు

# మిసెస్ అండర్‌స్టాండింగ్



బ్నిం

బ్నిం 12.11.448 వారాసిగూడ. సికింద్రాబాదు. 500061. ఫోన్ 27070169

**Misses Understanding**
Writer: BNIM ©

First Edition : 2004

Copies : 1000

To own this book pay Rs.65/- only

*Cover Design & Illustrations*
BAPU

*Layout Design:* Haneef Vipla

*For Copies:*
**Navodaya Publishers**
Karl Marx Road
Vijayawada-520002.

**Visalandhra Publishing House**
Sultan Bazar, Bank Street
Hyderabad - 500 001
and its Branches

**B. Mukund**
12-11-448, Warasiguda
Secunderabad - 500 061
Phone : 040-27078600

Printed at:
**Vipla Computer Services**
(Designers & Multi Colour Offset Printers)
Nallakunta, Hyderabad - 500 044.
Phones : 040-27676910, 55348445



గీతల్తో... రాతల్తో
నన్ను చిన్నప్పట్నుంచీ
'థ్రిల్' చేస్తున్న...
కళాపూర్ణులు - గురువరేణ్యులు
శ్రీ బాపు రమణ గార్లకి
సభక్తిక సమర్పణం!!

— శ్యాం

**అసలీ పుస్తకం అచ్చేయించేయాలని**

**సరదాపడ్డ కారణం...**

బాపుగారు

ఇవి చదివి మెచ్చుకుని

పాతిక బొమ్మలు వేసి ఇచ్చేయడం-

'స్వాతి'లో వేస్తానని వేమూరి బలరాంగారు ప్రోత్సహించటం.. అందుకని బానేవుందన్న ధైర్యం పెరగటం-

ఇంక మూడో ముఖ్యమైన పాయింట్

బి.డి.ఎల్. సత్యనారాయణ...

జోశ్యుల సూర్యప్రకాష్ ...అంతకుముందెప్పుడో..

మా అమ్మమ్మ జటావల్లభుల బాలా త్రిపుర సుందరమ్మ.. అచ్చేసి తీరాలని రెచ్చగొట్టెయ్యటం-

ఆఖరిగా... దీనికి అయే ఖర్చుకి డబ్బు

మా అమ్మ అంగీకరించి ఇవ్వడం-

(నావో... కావో? నాకూ తెలీదు)

ఇంక విప్ల విజయసేనారెడ్డిగారూ

హనీఫ్ విప్ల ... పర్లేదు... ఎన్ని సార్లైనా

'నీ తప్పులు' మేం దిద్దే, అచ్చేస్తాంతే

ప్రూఫ్‌రీడింగ్ చేసుకో... అని

నాకు టైమివ్వడం-

**ఈ కారకులకీ ప్రేరకులకీ ధన్యవాదాలు-**

Bapu




సంక్రాంతి నెలంతా... ముంగిట్లో ముగ్గులు పూయిస్తున్న ముద్దరాళ్లు కనిపిస్తుంటారు- ముఖ్యంగా... వొలికి పోయే ఈ వయ్యారాలు పల్లెటూళ్లలోనే కన్నుల పండుగగా కనిపిస్తాయి!!

కుచ్చిళ్లు పైకెగదోసి, నడుములో గుచ్చి... పైట బిగకట్టి, నేలపై 'ముగ్గులతివాచీ' పరుస్తున్న... పట్టు పరికిణీ, జార్జెట్ ఓణీల పిల్లలు ఇంటింటా... పరువానికి వచ్చిన పంటచేలల్లా వంగుని వుంటారు!!

రాత్రి భోజనాలు పూర్తిచేసుకుని 7 గంటలనుంచి అర్థరాత్రి దాకా... కల్లాపి జల్లే కన్నె బంగారులు... చుక్కలు పెడుతున్న మెరుపు చుక్కలూ... ముగ్గు సాగబోస్తున్న ముద్దు గుమ్మలూ కనువిందు చేస్తుంటారు.





పక్కింటి అరుగు మీంచో...ఎదురింటి కిటికీలోంచో ఈ అమ్మాయిల్ని దొంగచాటుగా చూస్తున్న కుర్రకారు... అమ్మలూ అక్కలూ ఓపిక తగ్గి లోపలికెళ్లిపోయినాక ముగ్గు 'బొమ్మల'మధ్యకి జేర్తారు-

'అద్భుతం' అన్నమాట... ముగ్గుకో... ముందున్న ముగ్ధకో ఏదేమైనా... ఎదుటి పిల్ల బుగ్గల్లో సిగ్గు మొగ్గలేస్తుంది!

పట్నంలో చదువుతూన్న ఈ కుర్రగాళ్లు సెలవలకొస్తూ కొనుక్కొచ్చిన వారపత్రికల్లో ముగ్గుబొమ్మలు అందిస్తూ ముచ్చట్లు మొదలెడతారు-

మర్నాడు గొబ్బిళ్లు పెడుతూ పాడే పాటలో.."మొగలీ పువ్వంటీ... మొగుణ్నివ్వావే..." అంటునప్పుడు...

గుండెల్లో పూసిన మొగలిపువ్వుకోసం... కళ్లు ఎదురింటి గుమ్మంకేసి తిరిగి... సిగ్గిల్లటం ఖాయం-

పండగ సెలవలు పూర్తైపోయి... కాలేజీకి (బస్తీకి) వెళ్లిపోయాక....ఆ సంకురాత్రుళ్లలో ఎదురింటి పిల్లలతో సాగించిన హీరోలు సరాగాలు మిస్ అయినందుకు... కొన్నిరోజులు బెంగ పెట్టుకోడం ఖాయం!!

ఇంక-మన హీరోయిన్ కూడా సంక్రాంతి అయిపోయాక గుమ్మం ముందు పెద్దముగ్గులు అద్భుతంగా పెట్టినా చూసి, 'ఆహా-ఓహో' అంటూ.. మెచ్చుకునేవాళ్లు ఎవరూ లేరు గదా అని...ముగ్గు గొట్టంతో రెండు లాగులు లాగించేస్తుంది-

హీరో మళ్లీ ఎప్పుడు పల్లెటూరు కొచ్చినా ఆ ముగ్గుల రాత్రులకున్న ముచ్చట్లుండవ్! అర్థరాత్రి వేళదాక ధైర్యంగా 'నడివీధిలో' నిలబడి కబుర్లు చెప్పుకోడాలుండవ్!!

పొద్దున్నే గుడ్‌మాణింగ్ సైగల్తో రాత్రి గీసిన ముగ్గుల అందాలు తిలకించడాలుండవ్!

భోగిమంటల్లో...పిడకల దండలేసే... 'అభ్యంజన మంగళాంగి' తాలూకు సమీప దర్శనాలు ఉండవ్!!

ఆ పండగే వేరు - ఆ సందడే వేరు.

పండగ రోజులు  ఎప్పుడూ ఉండిపోతే ఎంతబావుణ్ను?! ఆ సంక్రాంతి నెల్లో... పెంచుకున్న స్నేహమాధురీ భావాన్ని ఇంక భరించటం ఎలాగో ఇద్దరికీ అర్ధంకాదు–

ఇన్నేళ్లబట్టీ ఎదురింట్లోనే వుండే ఈ చింపిరి జుట్టు సీతాలూ– ఆ చీమిడిముక్కు సిద్దప్పా ఈ సంక్రాంతి నెల్లో మూర్తీభవించిన తెలుగుతనంలా, మూసపోసిన మొగతనంలా కనిపించడానికి అసలైనకారణం... ఈ సంక్రాంతి ముగ్గుబంధాలే–

ఆ రోజులు దాటగానే... ముగ్గులో పడేసిన అమ్మాయి గుమ్మం దాటకుండా దాక్కుంటుంది–

ఆపై సంక్రాంతికి సదరు హీరోయిన్‌కి వేరేవాడితో పెళ్లైపోయి, మొగుడితోబాటు వెళ్లిపోయి, ఆయనతో బాటే సంక్రాంతి పండక్కి పుట్టింటి కొస్తుంది–

ఇంక మళ్లీ ఆ అమ్మాయిని... ఆవిడగారు పెట్టే ముగ్గుల్నీ కూడా చూడకుండా... కిటికీ తలుపులు– పాత తలపులు బిగించేస్తాం!

ఇంతవరకూ రాసిన భాగం చదివి.. మా సరస్వతి “ఇంతకీ ఆ ఎదురింటి హీరోగారు మీరేనా” అని గుచ్చింతగా చూస్తూ.. నిలేసింది–

నేను జవాబు చెప్పలేదు–

మళ్లీ మొదట్నించీ పరిశోధనాత్మకంగా ఈ ‘సంకురాత్రుళ్లు’ చదవడం మొదలెట్టింది–

నాకు కొంచెం ఇబ్బందే అనిపించింది–

రెండోసారి చదివితే... నేనే ఆ చుక్కల్లో.. ముగ్గుల్లో... చుక్కల ముగ్గుల్లో.. చిక్కుబడ్డవాణ్నని టక్కున తెల్సిపోతుందిగా!!!

ఆ ఫ్లాష్‌బాక్‌లు రివైండ్ చేస్తే కొత్త చిక్కులు వస్తాయి.

సో...ఇలాంటి ‘స్వీటెస్ట్ ఫ్లాష్‌బాక్‌లు’ డైరీల్లో కూడా రాయకూడదు...








ఆవిడకి ఇష్టమైన (రంగు) చీరని బాలేదంటారు!

ఆవిడ అభిమాన రచయిత్రికి అక్షరాలు రావు పొమ్మంటారు!

ఇంగ్లీషు సినిమా చస్తే చూణ్నని ఆవిడ గోలెడుతుంటే.. రెండు టిక్కెట్లు కొని తెస్తారు–

కనకాంబరాలు ఆవిడకి ఇష్టమైతే తమరు మల్లెపూలు తీసుకొస్తారు–

ఘంటసాల పాటలు పెడితే కేసెట్ మార్చి సైగల్‌ని వినమంటారు–

ఆవిడ కిషోర్‌కుమారంటే.. మీరు ‘ససేమిరా’ అంటారు–

ఆఖరికి వంకాయ పచ్చడి చేస్తానంటే... వద్దు కొత్తిమిర వేసి కూరొండమంటారు– ఇలా–అంటే...అలా–అంటారు!! అసలు మీకీ వితండవాదం ఎలావచ్చిందో ఆవిడకి ఆర్థంకానిప్రశ్న–

ప్రతీవ్యక్తికీ కొన్ని టేస్టులుంటాయి- ఆ టేస్టుని చంపేస్తూ మీ అభిమాన విషయాలు, అభిరుచులు, అభిప్రాయాలూ ఆవిడనెత్తిన రుద్దేయటం ఏంటో అర్థం కాదు.

చిన్న చిన్న అభిప్రాయబేధాలు... చిలికి చిలికి గాలివాన అవటానికి కారణమవుతాయ్-

ప్రతీఇంట్లోనూ... రోజుకి పదిసార్లైనా వినిపించే తిట్టు... మీ..రె..ప్పు..డూ..ఇం..తే!!

'మీరెప్పుడూ ఇంతే' అనేమాట మీకు తేలిగ్గా... చిన్నమాటలా అనిపిస్తుంది కానీ.. అంతకన్నా బరువైన .. పెద్దతిట్టు మరేంలేదు. ఆమాట అంటూన్న క్షణాన ఆవిడ మొహంలో కనపడే కోపం.. బాధ.. చికాకు.. అసమర్థత... అసహ్యం హృదయనేత్రంతో చూడగలిగితే, మనోకర్ణంతో వినగలిగితే... మీరెప్పుడూ... అలా ప్రవర్తించరు- కానీ మీరు వినరు-చూడరు-తలపరు!! 'మీరెప్పుడూ ఇంతే' అనేమాట మగాళ్లనుకునేంత మామూలు మాట కాదనిపిస్తుంది నాకు!!

అరగదీసరగదీసరగదీసి,.. మళ్లీ అరగదీసి..విసిరిన బాణం ములుకులా తగలాల్సినమాట అది-

ఆవిడ ఆంతరంగిక ఇష్టాల్ని, అంతర్గత సంతోషాల్ని చెడగొట్టి....

'మగ'తనాన్ని ప్రదర్శించుకునే...మగాళ్లని 'మొగుళ్లు' అంటారు- అలాంటి వాళ్లీలోకంలో బోల్డుమంది ఉన్నారు!

ఆవిడ చదువుకోవాలో... ఉద్యోగం చేయాలో.... ఏమీవద్దు 'కార్యేషు దాసీ...' లాగా ఇంటి పట్టునే పడుండాలో... నిర్ణయించేది పుస్తె కట్టిన పురుషపుంగవుడేట మరి-

చాలామంది...ఆయన్లకి... ఆవిళ్లంటే ఇష్టమేగానీ.. ఆవిడ ఇష్టాలే అంత ఇష్టం వుండదు... అదేం పాపమోగానీ-





మోడ్రన్‌గా వుంటే "తెలుగుతనం కావాలంటారు" పోనీ... అలా వుంటే... "పల్లెటూరి పిల్లలా ఏంటావేషం కాస్త మోడ్రన్‌గా వుండ మంటారు".

ఒకరి ఇష్టం ఒకరు బలవంతంగా రుద్దుకోకుండా ఒకరంటే ఒకరు ఇష్టంగా బతికేస్తే... అన్యోన్య దాంపత్యపు మార్కులు వేయించుకుంటారు.

'గాడిదగుడ్డు మీ బోడి మార్కులు ఎవరికి కావాలి... ఆత్మవంచన చేసుకుని ఎవరు బతుకుతారు?' అని మీరు మళ్లీ వితండవాదం చేస్తారు...నాకు తెల్సు- మీరెప్పుడూ ఇంతే! మీ ఖర్మ!!

అయినా పెళ్లాం చెప్పిన మాట వింటే పరువు తక్కువ అనే భావన మీ కెందు కండీ-

ఆఫీసు విషయాలు, అలీన విధానం, అణుబాంబులు, కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, రాజ్యాంగంలో రావల్సిన మార్పులు లాంటి గొప్ప విషయాల గురించి ఆలోచించాల్సిన మీ 'మేధస్సు' ఆఫ్టాల్.... మీ ఇంటి వంట గురించో, మీ ఆవిడ కట్టుకున్న చీర గురించో, ఆవిడ పెంచుకోవాల్సిన టేస్టు గురించో లెక్చర్లిచ్చి వేస్ట్ చేసుకోద్దు!

మీరిలాంటి చిన్న విషయాల్లో తలదూర్చడం మూలాన్ని 'మీరెప్పుడూ ఇంతే' అనే భయంకరమైన తిట్టుకు బలైపోతారు-

'మీరెప్పుడూ ఇంతే' అనేమాట ఆవిడ తాలూకు మాడ్యులేషన్ విన కుండా.... 'తిట్టూ-గిట్టూ' అంటూ ఓ డెసిషన్‌కొచ్చెయ్య కూడదని మా సరస్వతి అంటుంది!!

నఖక్షతాలకో... మరోక్షతాలకో 'మీరెప్పుడూ ఇంతే' అంటే ఫరవాలేదని తన ఆర్గ్యుమెంట్-

తనెప్పుడు ఆ మాట వాడినా బుగ్గ తుడుచుకుంటూనే అంటుంది- మాడ్యులేషనేంటో... అక్షరాల్లో చెప్పలేను.




కలకంఠి కంట కన్నీరొలకటం దేహానికి, గేహానికి, (కొండొకచో భర్తగారి అహానికి) ఏమంత మంచిదికాదని చాలామంది పెద్దలు చెప్పారు!!

చీరకొంగుకి, ఎడంచేతివైపు కూచున్నవాళ్లకీ...(ఏడ్చేవాళ్లకి ఎడంచేతివైపు ఉండరాదని సామెత... దానికర్థం ఆవిడ ఏడుస్తూ చీది ఎడంచేతి వైపు వేస్తుందిట?!) చిన్నపిల్లల జళ్లకీ, కాపోతే గుళ్లకీ, స్టీలుగిన్నెలకీ... అసలు దేనికీ మంచిది కాదండీ... గృహఓనరి కన్నీరుపెట్టటం!!

అవసరమా, అనవసరమా, సాధ్యమా, అసాధ్యమా గమనించి, సమయానుకూలంగా కించిత్తింగితంతో మోతాదు మీరకుండా స్త్రీ కన్నీరు వలికిస్తూ పోతే... కోరికలు సత్వరంగా తీరడంతో బాటు



సంసారం తగు ఉప్పువేసిన సాంబారులా వుంటుంది!!(కన్నీరు ఉప్పగా ఉండటం ఇక్కడ గమనార్హం!)

బొత్తిగా చల్లగా...చప్పగా...అఘోరిస్తే ఇల్లైనా ఇల్లాలయినా బోరు కొట్టేస్తుంది– కొంచెం...(ఖొంఛెమే) 'గరంగరం'గా భార్యగారు విజృంభిస్తేనే... మర్నాటిరాత్రి మల్లెపూలందించే 'చల్లటి' ఆనందం వంటికి పడుతుంది–

అయితే ఇంతమహత్తుగల 'కన్నీరు'ని కంచిపట్టుచీరకో, రవ్వల నెక్లెస్సుకో, మువ్వల వొడ్డాణానికో, చంద్రమండలం తీసుకెళ్లమనడానికో... తాజ్‌మహల్ కొని పెట్టమనటానికో కాక... భర్త సాధ్యా సాధ్యాలు గమనించి.... బంజారా కాటన్ శారీకో, దగ్గర్లోఉన్న సినిమాకో, వినియోగిస్తే... రిప్లైగా ఆయనగారు కూడా కన్నీరు పెట్టక్కర్లేదు.

తన గురించీ... తను పొందాల్సిన దానిగురించీ కాక, పక్కవాళ్ల గురించీ ... వాళ్లకి అందిన దాని గురించీ... కళ్ల 'నల్లాలు' ఓపెన్ చేసే అంగనలు అప్పుడప్పుడు మనకి కనిపిస్తుంటారు.

ఆ కన్నీటిని 'ఉడుకు' నీళ్లు అంటారు!

మొగుడు హాయిగా ష్వర్గషీమల్లో... విహరించి, ఇంటికొస్తే మళ్లీ తాగొచ్చారా అనేప్పటి నీళ్లూ.....

భర్త ఆఫీసులో ఏ అమ్మాయిమీదైనా జాలిపడి పాపం సినిమాకి తీసుకెళ్తే... ఆ వగలాడితోనా అని నిలదీసే కన్నీళ్లూ.... ఇవీ ఉడుకు నీళ్లేట!

మార్చలేని నడవడికీ, తీర్చలేని కోర్కెలకీ, బొగ్గునలుపు కడగటానికీ, ఎలకతోలు తెల్లబర్చడానికీ... అస్సలు కన్నీరు వేస్టు చెయ్యకూడదు (ఇంకా కన్నెర్ర చెయ్యడం బెటరు) నిత్యం ఏడ్చేవాళ్లకి హడలిచచ్చే వాళ్లుండరుగానీ.... అలుగుటయే ఎరుంగని... అసలు కన్నీరే ఎరగని అర్థాంగి ఓ ఫైన్ ఈవెనింగ్ ఝామ్మని పడకసీను వేసి, కన్నీరొలికిస్తే.... రాత్రికి రాత్రి పట్టాభిషేకాలు వనవాసాలుగా తారుమారు చేసేయచ్చు– నందన వనంలో ఉన్న పారిజాతవృక్షం తెచ్చి సొంత పెరట్లో పాతించేసుకోవచ్చు–

కనుక.... బంగారంలాంటి కన్నీరుని... అరుదుగా, అదుపుగా, పొదుపుగా వాడుకోవాలి–

పెళ్లైన కొత్తలో ఓరోజు ఆఫీసునుంచి రాగానే మాసరస్వతి కళ్లలో ఈ ముత్యాలు చూశాను. 'సంగతేమిటని' నిజంగానే... ఆందోళనగా అడిగాను (కొత్తపెళ్లాం మోజుకదా)

"ఇందాకానే పేపర్లో చదివాను– నికోటిన్ చాలా ప్రమాదంటండీ– ఆ వెధవసిగరెట్లు మానెయ్యరూ" అంది... కన్నీళ్లు బొట బొటా కారుస్తూ–

'సర్లే మానేస్తానని' హామీ ఇస్తూ...కళ్లు తుడవడానికి దగ్గరకెళ్లాను. చేతిలో ఉల్లిపాయ వెనక్కి దాచేసినట్లు వాసన చెప్పేసింది!

అమ్మదొంగా.... ఉల్లిపాయ తెచ్చిన 'కన్నీళ్లు' ఇలా వాడుకుంటున్నావా అనుకుని... "సర్లే.... సరూ ఇంకావెధవ సిగరెట్లు కాల్చను ఖరీదులుకూడా పెరిగాయి– 'బీడీ' మొదలు పెడతాన్లే–"అన్నాను....

కంగారుగా సరస్వతి.... "వద్దండి బాబోయ్– సిగరెట్లే కాల్చండి–నాకు ఆ బీడీ వాసన అస్సలు పడదు" అని నవ్వేస్తూ ఉల్లిపాయ వల్చేయడంలో పడింది.

ఏడ్చి సాధించలేం ఏదీను... హసనంతో, సహనంతో ఎన్నైనా సాధించవచ్చు–

నాచేత మా సరస్వతి 'చాలాసార్లే' సిగరెట్లు మాన్పించ గలిగింది! చుక్క కన్నీరెట్టకుండా!!







# ప్రేమించే హృదయం

పెళ్లికి ముందు ప్రేమ భలే థ్రిల్–

ప్రేమించినపిల్ల ఏ ఆటంకాలూ లేకుండా వైఫ్ అయిపోతే... అదో సర్‌ప్రయిజ్ లైఫ్‌కి!!

కానీ వొచ్చిన చిక్కల్లా... మగాడు లైనేసేటప్పుడు గడగడా ప్రేమపాఠాలు అప్పగించడానికీ, 'అరువుతెచ్చుకున్న' ఆదర్శాలు ఆమె ముందు వల్లించడానికీ... గొంతూ, భాషా, వెరసినోరూ హోల్ మొత్తంగా ఖర్చు చేసుకుంటాడు–

తీరాపెళ్లయి ఇల్లాలిగా ఇంట్లో అడుగుపెట్టిన సదరు గర్ల్‌ఫ్రెండ్... అప్పుడు సిగ్గుల మొగ్గలా... ముగ్ధమోహనంగా... మూగబాసల్తో పొదుపు చేసుకున్న గొంతూ-భాషా-వెరసినోరూ....శతసహస్ర స్వరాల్తో... నాదాల్తో... రాగాల్తో... మహాద్భుత గర్జిత ఘోషతో వినియోగానికి తెచ్చి విజృంభిస్తుంది!

చిల్లరమల్లరగా మిగిలిన మగ గొంతు తాలూకు లోలోపలి సణుగుడూ... గొణుగుడూ కూడా... ఆవిడగారి గళవాహిని దూరంగా.... సుదూరంగా నెట్టేస్తుంది!

అప్పుడు మొదలవుతుందండీ... సంసారాధ్యాయం!!

“పువ్వుల్లోపెట్టి చూసుకుంటాననీ, అరచేతిలో వైకుంఠం చూపిస్తాననీ పొలిటికల్ నాయకుల్లా వచన కవిత్వంతో రెచ్చ కొట్టారెందుకని భార్య రెచ్చిపోయి నిలదీసినప్పుడు.... జవాబురాక...మొహంచాటు చేసి, అంతకుముందే పడిపోయిన నోరెళ్లబెట్టి, నామమాత్రంగా మిగిలిన దాన్లోని నాలికని తెగ (తెగన్=తెగునట్లుగా) కొరుక్కోవాలి-

లవ్‌టైమ్‌లో...

‘సినిమాకెళ్దాం సరూ ప్లీజ్... పోనీ పార్కుకి వస్తావా?? అచ్చా అయితే జస్ట్ బసేరాలో ఐస్‌క్రీమ్ తిందామా?? అంటూ మనం అప్పుడిచ్చిన వరాలు అమ్మానాన్నల భయాల వల్ల వాయిదా వేసిన అమ్మాయి... పెళ్లికాస్తా అయ్యాక... అడిగితే, మొదటి వారంలోనే జేబులు అడుగంటుతాయి. ఒకవేళ ఆ కోరికల లిస్టు అడగలేదనుకున్నా ప్రమాదమే!!

తమరు... పరిచయమైన కొన్నిరోజులకే సినిమాకెళ్దాం... హోటల్ కెళ్దాం.. అని దండకాలు చదివారుగా- అదో పేద్ద తప్పు కదండీ... దాంతో ఆవిడగారు... దిల్‌కీ దిమాక్‌కీ పని చెప్పి... రాంగ్ థాట్స్ లోకి వెళ్లిపోతుంది- మీకు పరిచయమయిన అందర్నీ ఇలా సినిమాకీ షికార్లకీ తిప్పారా అని... డౌట్లో పడిపోతుంది- ఇంక ఆ విషబీజం ఆవిడ హృదయ నందనవనంలో పిచ్చిమొక్కగా పెరిగిపోవచ్చు-

అది బోల్డు వెర్రితలలేసి మహావృక్షంగా ఎదిగి పోవచ్చు-





అందుకని... పెళ్లాడదామని అనుకున్న పిల్ల దగ్గర ప్రియుడు ఓవర్ ఏక్టివ్‌గా డాంబికాలు చెప్పి ప్రేయసిని పెళ్లాంగా మార్చకూడదు-

ఆడపిల్ల అంతరంగం అర్థంచేసుకోవటం అంత ‘ఇది’కాదు-

మనం స్టయిలిష్‌గా సిగరెట్ తాగటం లైక్ చేసి, పళ్లికిలించి, మనసు దోచిన అమ్మాయే... మూడు ముళ్లూ వేయించుకోగానే సిగరెట్ మానేయమని ఉపదేశం మొదలెడుతుంది- దటీజ్ లేడీ!!

ఇంకో పాయంట్... పెళ్లాంగా వచ్చిన అలనాటి ప్రేయసి అసలు బుద్ధిమంతురాలు-అయినా... హీరోగారు ఏమ్మాయో... మంత్రమో వేశాడోగానీ ‘లవ్’ లో పడిపోయింది-

తనలాంటి గట్టి పిల్లకూడా ‘బెట్టు’ వదలి లవ్‌లో పడ్డప్పుడు, మిగిలిన స్త్రీజాతంతా ఇంకా ‘ఈజీ’గా ఈయనగారి బుట్టలో పడిపోరని గ్యారంటీ ఏంటి? ఇదో భయం- భయంకన్నా... మించి అనుమానం... సహజంగా వుంటుంది ఆవిడకి!

అంచేత... అనుక్షణం మగడి హృదయాన్ని స్టెతస్కోపుపెట్టి వింటూం టుంది వైఫ్-

మీరు నాకు ముందు ఎవర్నైనా ప్రేమించారా అనే ‘పిచ్చి’ ప్రశ్న ఓ మసక వెన్నెట్లో  ఖచ్చితంగా వస్తుంది భార్యనుంచి-

మగ మొగాన రంగులు మారినా... మసక చీకట్లో ఆవిడకి ఏం కనిపిస్తుందిలే అనుకోద్దు- భర్త హృదయస్పందన చెవి ఆన్చి వింటున్న వేళే.... తీయటి గొంతుతో ఆ ఘాటుప్రశ్న వేస్తుంది! దానికి సరైన జవాబు నోరిప్పి చెప్పకుండా నిద్దర నటించడం ఉత్తమపురుష లక్షణం-

అంతకు ముందే ప్రిపేరయిన జవాబుంటే గడగడా వప్పగించేయటం మధ్యమపురుష లక్షణం-

నిజం చెప్పి, ఇరుకునపడ్డం అధమాధమపురుష లక్షణం.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=365